## ఫైనాన్స్ వేధింపులు తట్టుకోలేక క్యాబ్ డ్రైవర్ ఆత్మహత్య





**నమస్తే న్యూస్ వికారాబాద్ జిల్లా పూడూరు మండలం సెప్టెంబర్ 15** పూడూరు మండల పరిధిలో తూర్కు ఎంకేపల్లి గ్రామంలో గుంతపల్లి సాయికుమార్ వయసు 27 సంవత్సరాలు అతనికి పెళ్లి అయింది ఒక నెల పాప ఉన్నది కానీ వాటన్నిటిని ఆలోచన చేయకుండా ఫైనాన్స్ వేధింపులకు తట్టుకోలేక ఇలాంటి త్మహత్య నిర్ణయం తీసుకోవడం జరిగింది అతను గత నాలుగు ఐదు సంవత్సరాల నుండి ఎయిర్పోర్ట్లో క్యాబ్ డ్రైవర్గా పనిచేస్తున్నారు..అనుకోకుండా మళ్ళీ ఒక బండి చోళ మండల్ ఫైనాన్స్ షోరూం బండి తీసుకోవడం ఫైనాన్స్ చెల్లింపు విషయంలో ఫైనాన్సర్కు ఆయనకు మాటల ఘర్షణలు జరిగిన తర్వాత ఫైనాన్సర్ అతనిపై చాలా తీవ్రంగా వేధింపు చేయడం జరిగింది. ఇట్టి విషయమై కుటుంబ సభ్యులకు ఆరోపించాడు. దానిపై ఎలాంటి స్పందన రాకపోవడంతో అతను మనస్థాపనకు గురై శుక్రవారం నాడు శంషాబాద్ లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకున్న శంషాబాద్ పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించడం జరిగింది. స్థానికులు కుటుంబ సభ్యులు ఫైనాన్స్ సంస్థల వేధింపులు మితిమీరడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి కాబట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆగ్రం వ్యక్తం చేశారు.

## పెద్ద శంకరంపేట లో అపూర్వ సమ్మేళనం



**నమస్తే న్యూస్ నారాయణఖేడ్ డిజైన్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట** పెద్ద శంకరంపేటలో 1982 83 వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. 42 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను సభ వేదికగా ఒకరినొకరు నెమరు వేసుకున్నారు. వివిధ హెూదాల్లో పదవుల్లో ఉన్న విద్యార్థులు అప్పటినుంచి జరిగిన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా కార్యక్రమానికి హాజరైన అప్పటి ఉపాధ్యాయులు సత్తయ్య, రంగారెడ్డి లను ఘనంగా సత్కరించారు.

## ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గం శాసన సభ్యులు, మన అన్న ఏశ్రీ బొండా ఉమామహేశ్వరావు గారి ఆదేశానుసరము..











**నమస్తే న్యూస్ విజయవాడ :**ఈ రోజు దుర్గ అగ్రహారం,అనపర్తి వారి వీధిలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకొని అనంతరం,19లక్షల.67 వేల రూపాయల నిధులుతో నూతనముగా నిర్మిస్తున్న లిక్కి పుల్లయ్య వీధి C.C రోడ్డు పనులను పరిశీలించడం జరిగింది. ఈ పర్యటనలో 25 వ డివిజన్ అధ్యక్షులు మాచర్ల గోపినాథ్, విజయ కృష్ణ సూపర్ బజార్ డైరెక్టర్ దొంగర ఆంజనేయులు,సీనియర్ నాయకులు బెవర దుర్గారావు, డివిజన్ ఐటీడీపి అధ్యక్షుడు జొన్నలగడ్డ భరత్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి మహిళా మృతి



**నమస్తే న్యూస్ :శంకరపట్నం/ సెప్టెంబర్/14:**శంకరపట్నం మండల పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన ఓరుగంటి భారతి శుక్రవారం రోజున కుటుంబ సభ్యులతో మాట్లాడుకుంటున్న సమయంలో మాటకు మాట పెరిగి ఆవేశంలో తన ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే హనుమకొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు.చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.తన భర్త ఓరుగంటి వెంకటరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి తెలిపారు.

# పవిత్ర సిలువకొండ జాతర మహెూత్సవం

### సిలువ కొండ కమిటీ అధ్యక్షుడు సభ్యుల సహకారంతో జాతర మహెూత్సవ

**నమస్తే న్యూస్ వికారాబాద్ జిల్లా పూడూరు మండలం సెప్టెంబర్ 15** పూడూరు మండల పరిధిలో గట్టుపల్లి గ్రామంలో సిలువ కొండ జాతర మహెూత్సవం ఎంతో రంగ రంగా వైభవంగా జరుపుటకు సిలువ కొండ కమిటీ అధ్యక్షుడు కమిటీ సభ్యుల సహకారంతో ఎంతో రంగ వైభవంగా ఏసుప్రభు యొక్క పవిత్రమైన సిల్వకొండ పుణ్యక్షేత్రం నందు జాతర కార్యక్రమాన్ని పరిగి విచారణ పాస్టర్ ఆధ్వర్యంలో ఈ జాతర మహెూత్సవాన్ని జరిపించడం జరిగింది. పవిత్రమైన సిలువ కొండ జాతర మహెూత్సవానికి చుట్టుపక్కల నుండి వచ్చిన పాస్టర్లందరికీ మరియు భక్తులందరికీ స్వాగతం సుస్వాగతం పలికిన సిలువ కొండ అధ్యక్షుడు మరియు సభ్యులందరూ కలిసి ఏర్పాటు చేయడం జరిగింది..ఈ సందర్భంగా పాస్టర్ వచ్చిన తర్వాత ఏసుప్రభు యొక్క పారిశుద్ధ కీర్తనలు ఆయన యొక్క ప్రవచనాలు భక్తులందరికీ చాలా చక్కగా ఏసుప్రభు యొక్క మాటలను గాని పాటలను గాని చాలా చక్కగా అందరికీ అర్థమయ్యే విధంగా చెప్పడం జరిగింది. ఆయన ప్రవచనాలతో భక్తులు ఎంతో మంత్రముక్తులైనారు ఏసుప్రభు యొక్క మాటలను గాని పాటలను గాని విని వచ్చిన



భక్తులందరూ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. వచ్చిన వారందరూ భక్తులకు అందరికీ. మధ్యాహ్నం భోజన





సదుపాయాలు కూడా ఏర్పాటు చేశారు..అందరూ చక్కగా భోంచేసి చేయగలరని అందరికీ మనవి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిలువ కొండ అధ్యక్షుడు కమిటీ సభ్యులు గ్రామ సీనియర్ నాయకులు గ్రామ యువజన నాయకులు చుట్టుపక్కల ప్రాంతాల వారు వందల సంఖ్యలో పాల్గొనడం జరిగింది...

# ఎస్సీ గురుకుల సొసైటీలో 317 జీవో అమలు అవకతవకలు గురించి టీగారియా సంఘ భవనంలో సమావేశం

**నమస్తే న్యూస్ (ఎల్ బీ నగర్) సెప్టెంబర్ 14 రంగారెడ్డి జిల్లా సాయినాథ్ జర్నలిస్ట్:**ఎస్సీ గురుకుల సొసైటీలో 317 జీవో అమలులో జరిగిన విధానం సంబంధం లేని జోన్ లో కూడా ఉపాధ్యాయులను బదిలీ చేయడం అనేటటువంటి అనేక రకమైన అవకతవకలను ప్రభుత్వం దృష్టికి ప్రభుత్వ పెద్దల దృష్టికి, టీచర్ ఎమ్మెల్సీలు దృష్టికి, ప్రముఖ రాజకీయ పార్టీల యొక్క రాష్ట్ర అధ్యక్షులు దృష్టికి, అన్ని పత్రికా యజమాన్యాల దృష్టికి తీసుకువెళ్లాలనే కార్యక్రమాన్ని ఈరోజు టిగారియా సంఘ భవనంలో జరిగిన 317 బాధితుల యొక్క సమావేశంలో తీర్మానించడం జరిగినది. ఈనెల 25వ తారీకన హైదరాబాదులో సుమారు 150 మంది ఉపాధ్యాయులచే బస్సు యాత్రలను నిర్వహించి గౌరవ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్, 317 కమిటీ మంత్రివర్యులు శ్రీ దామోదరం రాజ్ నరసింహ , శ్రీ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకరును కలిసి సొసైటీలో జరిగినటువంటి అన్యాయము అక్రమాలను వారి దృష్టికి తేవాలని నిర్ణయించడం జరిగినది. అదే రోజు జరిగే బస్సు యాత్రలో అన్ని రాజకీయ పార్టీల యొక్క రాష్ట్ర అధ్యక్షులను, ముగ్గురు టీచర్ ఎమ్మెల్సీలను, గౌరవ చీఫ్ సెక్రటరీ గారిని, గౌరవ సంస్థ కార్యదర్శి గారిని, వీరందరితో పాటు అన్ని పత్రిక యాజమాన్యాల సంపాదకులను తప్పనిసరిగా కలిసి 317 జీవో వల్ల స్థానికత కోల్పోవడం లో జరిగిన అన్యాయాన్ని పూర్తిగా వివరిస్తూ తగు న్యాయంకై విజ్ఞాపన పత్రాలను సమర్పించాలని తీర్మానించెనైనది. ఎస్సీ గురుకులంకు సంబంధించినటువంటి ఉపాధ్యాయ వర్గము 150 మంది వరకు ఈ బస్సు యాత్రలో పాల్గొనాలని తీర్మానించడం జరిగినది. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 2018 అనేది ఆర్టికల్ 371D వ్యతిరేకమని దాని ద్వారా ఇవ్వబడినటువంటి 317 జీవో వల్ల చాలామంది ఉద్యోగులు ఉపాధ్యాయులు తమ స్థానికత కోల్పోయి నానా ఇబ్బందులు పడుతున్న సందర్భం ఒక ఎత్తు అయితే, ఎస్సీ గురుకుల సొసైటీలో దాన్ని అమలు చేసిన విధానం మరొక ఎత్తు. 317 జీవో అమలు చేయాలి అంటే ఒక ఖచ్చితమైన కమిటీ ఏర్పాటు చేయాలి ఆ కమిటీకి అధికారిగా




ఆ శాఖకు సంబంధించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉండాల్సిన అవసరం ఉంది. ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ఈ కమిటీ చూడాల్సిన సందర్భంలో ఎస్సీ గురుకుల సొసైటీలో మాత్రం ఒక విచిత్రమైన పరిస్థితి అమలు చేయబడినది. ఇవేవీ ఎస్సీ గురుకుల సొసైటీలో పరిగణలోకి తీసుకోక పోవటం వల్ల చాలా అవగతవకలు జరిగి చాలామంది ఉపాధ్యాయులు నష్టపోతున్నట్టు గా ఈరోజు సమావేశం స్పష్టంగా ఆధారాలతో సహా తీర్మానించారు. ఎస్సీ గురుకుల సొసైటీలో 317 జీవో అమలు వల్ల జరిగిన ఈ క్రింది పొరపాట్లు కచ్చితంగా సవరించాలని ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని ఈనాటి సమావేశం విజ్ఞప్తి చేస్తున్నది. జరిగిన పొరపాట్లు సరిచేసుకోవాలని 12 లో జోనల్ క్యాడర్ పోస్టులను ఏ విధంగా విభజించాలనేది చాలా స్పష్టంగా ఉన్నది. ఎరస్ట్ వైల్ జోన్ 5 కేడర్ ఎంప్లాయిస్ అందరిని నూతన పి ఓ 2018 ద్వారా ఏర్పడిన కొత్త జోన్స్ 1,2,3,4 లలో మాత్రమే ఆలోట్ చేయాలనీ వారికి ఎట్టి పరిస్థితుల్లో నూతన జోన్ 5,6,7 లలో ఇవ్వరాదని చాలా స్పష్టంగా ఉన్నది. అదేవిధంగా ఎరస్ట్ వైల్ జోన్ 6 వారిని నూతన 5,6,7 లలో మాత్రామే ఇవ్వాలని ఆదేశాలు ఉన్నవి. ఈ ఆదేశాలకు భిన్నంగా ఇష్టను రీతిలో ఉత్తర్వులు ఇవ్వడం వల్ల సుమారు 150 మంది వరకు పాత జోన్లను వదిలిపెట్టి కొత్త జోన్లకు వెళ్లాల్సిన పరిస్థితి కేవలం ఎస్సీ గురుకుల సొసైటీలో




మాత్రమే జరిగినది అని ఈ సమావేశము అభిప్రాయపడుతూ ప్రభుత్వానికి యాజమాన్యానికి 24 వ తారీకు వరకు పరిష్కరించమని విజ్ఞప్తి చేసింది. అదే 317 జీవోలో మల్టీ జోన్ క్యాడర్ పోస్టుల విభజన కూడా ఏ విధంగా చేయాలనేటటు వంటిది చాలా స్పష్టంగా పేర్కొనడం జరిగినది. జీవో లో పేర్కొన్న పేరా 13 మరియు పేరా 14 గల స్పష్టమైనటువంటి ఆదేశాలు పరిగణలోకి తీసుకున్నట్లయితే ఎరస్ట్ వైల్ జోన్ 5 వారందరినీ కూడా మల్టీ జోన్ 1లో మాత్రమే అడ్జస్ట్ చేయాలని, అదేవిధంగా ఎరస్ట్ వైల్ జోన్ 6 వారిని అందరిని కేవలం మల్టీ జోన్ 2 మాత్రమే ఆలోట్ చేయాలి అనే ఆదేశాలు ఉన్నప్పటికీ కూడా పరిగణలోకి తీసుకోకుండా పూర్తిగా ఇష్టను రీతిలో అక్రమ అలాట్మెంట్లు చేయడం, రాజ్యాంగపరమైన హక్కులను కాలరాయటమేనని తెలంగాణ ఉద్యమాన్ని కించపరచటమే , స్థానికతను అవమానపరచటమే ఈనాటి సమావేశంలో సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ జరిగిన అన్యాయాలన్నింటినీ మరొకసారి సంస్థ అధికారులకు గౌరవ మంత్రి గారికి రేపు లేదా ఎల్లుండి సంఘం తరఫున వినతి పత్రాల ద్వారా సమర్పించి 24 తేదీ లోపల వారి నుంచి సానుకూలమైన స్పందన రానిచో న్యాయం కొరకు 25 వ తేదీ 150 వరకు ఉపాధ్యాయుల బస్సు యాత్ర ద్వారా పై పెద్దలకు మరొక్క విన్న వించాలని ఇది 317 బాధితుల మొదటి కార్యాచరణ మాత్రమే అని తీర్మానించారు సమావేశం లో పాల్గొన్న వివిధ జిల్లాల టిగారియ బాద్యులు. డాక్టర్ మధు సూదన్, జనరల్ సెక్రటరీ సెంట్రల్ యూనియన్ ఎస్ గణేష్, జనరల్ సెక్రటరీ జనార్ధన్, ఆర్గనై సెక్రటరీ బిక్షమ్ యాదవ్ ఎస్ సీ సొసైటీ ఈ సమావేశంలొ పాల్గొన్నారు.

# పరిగి, వికారాబాద్ లో అర్ధరాత్రి బ్లాక్ లో యూరియా విక్రయాలు

- అధికారుల కనుసైగలోనే కొనసాగుతుందంటూ ఆరోపణలు
- రైతులకు అందాల్సిన యూరియా అధిక ధరలకు విక్రయిస్తారా..
- అధికారులు నిర్లక్ష్యం వీడాలంటూ రైతుల మండిపాటు

**నమస్తే న్యూస్ వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 15 పరిగి :** గత రెండు నెలలగా రైతులు తిండి నీళ్లు మానుకొని రోజుల తరబడి యూరియా కోసం పడిగాపులు కాస్తుంటే మరోవైపు అర్ధరాత్రి దర్జాగా అధిక ధరలకు యూరియా,ను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఫర్టిలైజర్ షాపుల యజమాన్యం లైన్లో నిల్చున్న వారికి కాకుండా అర్ధరాత్రి ఆటోలలో యూరియా బస్తాలు వేసి ఎక్కడికి పంపిస్తున్నారు. అంటూ నిలదీసిన రైతులకు సరైన సమాధానం చెప్పకుండా తప్పించుకున్న ఓ ఫర్టిలైజర్స్ షాప్ యజమాన్యం ఈ ఘటన వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని ఓ ఫర్టిలైజర్ షాపులో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం యూరియా కోసం రైతులు తిండి తిప్పలు మానుకొని రోజంతా లైన్లో నిలబడి ఎదురుచూసిన రైతులకు స్టాక్ అయిపోయిందంటూ కొందరికిచ్చి కొందరిని రేపు రాపొండి స్టాకు వస్తుంది అని తిరిగి పంపించారు. తీరా చూస్తే అర్ధరాత్రి ఆటోలలో సుమారు ఒక్కో ఆటోలో 10 నుండి 15 యూరియా బస్తాలను వేసి పంపిస్తున్న సమయంలో గమనించిన రైతులు,కొందరు ఫర్టిలైజర్ షాపు దగ్గరికి వెళ్లి మేము రోజంతా నిలబడితే మాకు స్టాక్ లేదన్నారు. మరి ఆటోలలో యూరియా, బస్తాలు వేసి అక్రమంగా ఎక్కడికి పంపిస్తున్నారు అంటూ షాపు యజమానిని నిలదీస్తే ఎలాంటి సమాధానం చెప్పకుండా తప్పించుకునే ప్రయత్నం చేశారంటూ రైతు తెలిపారు. రైతులకు సరిపడా స్టాకు అందుబాటులో ఉన్నప్పటికీ లేదు రేపు స్టాక్ వస్తేనే మీకు




అందిస్తామని చెప్పి రైతులకు ఇవ్వకుండా అర్ధరాత్రి అధిక ధరలకు విక్రయించడం ఎంతవరకు సమంజసం అంటూ రైతులు మండిపడుతున్నారు. ఇదంతా సంబంధిత వ్యవసాయ అధికారుల%ఓ% కనుసైగలోనే జరుగుతుందని ఆరోపిస్తూ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సైతం ఫర్టిలైజర్ షాప్ యాజమాన్యాలతో కుమ్మక్కై అర్ధరాత్రి యూరియాలోడు వస్తే దాంట్లో సగానికి సగం ఫర్టిలైజర్ షాపులకు విక్రయిస్తున్నట్టు ఆరోపణలు అయితే చాలానే ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు దృష్టి సారించి రైతులకు అందాల్సిన యూరియా సక్రమంగా అందించాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికే భారీ వర్షాలతో రైతులు భారీగా పంట నష్టపోయ్యారు. యూరియా కొరతతో పూర్తిగా నష్టపోతుందని ఆవేదన గురవుతున్నారు. విటన్నిటిపై దృష్టి సారించి సక్రమంగా యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు వేడుకుంటున్నారు.

**వికారాబాద్లో సైతం ఇదే పరిస్థితి నెలకొంది.**

యూరియా కోసం రోజంతా నిలబడిన రైతులకు కాకుండా అది ,కార పార్టీ నాయకులకు ఫర్టిలైజర్ షాపులకు పెద్ద మోతాన యూరియా సరఫరా చేస్తూ ఫర్టిలైజర్ షాప్ యాజమాన్యంతో కుమ్మక్కై సొసైటీ దగ్గర యూరియా స్టాక్ లేదు లోకల్ ఫర్టిలైజర్ షాప్ ల దగ్గర స్టాక్ ఉంది అక్కడికి వెళ్లి తీసుకోండి అని చెప్పడం





తో రైతులు అక్కడికి వెళ్తే అధిక ధరలకు విక్రయిస్తూ రైతుల పట్ల మోసాలకు పాల్పడుతున్నారంటూ రైతులు మండిపడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం యూరియా బస్తాలు విక్రయించాలి కానీ వికారాబాద్ లో మాత్రం వాటన్నిటికీ విరుద్ధంగా అధిక ధరలకు యూరియా,ను విక్రయిస్తూ ఫర్టిలైజర్ షాప్ యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నారు. అంటూ రైతులు మండిపడుతున్నారు. జిల్లా అధికారులకు కూతవేటు దూరంలో ఉన్న జిల్లా కేంద్రంలోనే ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడితే వివిధ మండల కేంద్రాల్లో రైతుల పరిస్థితి ఏంది అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెట్ట విరుద్ధంగా అక్రమంగా అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్న వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# పరిగి లో ప్రశాంతంగా మిలాద్ ఉన్ నబీ ర్యాలీ



**నమస్తే న్యూస్ వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 15 పరిగి :** పరిగిలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా మైనారిటీ నాయకులు నిర్వహించిన ర్యాలీ ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, ఇందులో భాగంగానే ఆదివారం మిలాద్ ఉన్ నబీ ర్యాలీని పరిగి పట్టణంలోనే ప్రధాన క్రీడలలో నడుచుకుంటూ ఘనంగా నిర్వహించారు. మైనార్టీ యువకులు, ఈ ర్యాలీలో భారీగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, జేఏసీ రవి కుమార్, మాజీ కౌన్సిలర్ మునీర్, మీర్ తాహీర్, మౌలానా, హాజీ పటేల్, ఆసిఫ్ ,ఉస్మాం,ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

